క్లుప్తంగా

లక్ష్యం దిశగా వననర్సరీలు

నాగారం : హరితహారం కార్యక్రమానికి లక్ష్యానికి అనుగుణంగా వననర్సరీల నిర్వహణ చేస్తున్నామని ఎంపీడీఓ గాలి శోభారాణి తెలిపారు. మంగళవారం పస్తాల, శాంతినగర్ గ్రామాల్లో వన నర్సరీలను పరిశీలించి మాట్లాడారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో 1.70లక్షల మొక్కల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. వన నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. దెబ్బతిన్న షేడ్‌నెట్స్ స్థానంతో నూతన షెడ్‌నెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆమెతో పాటు ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఫీల్డ్‌అసిస్టెంట్ అంజయ్య, మధారు తదితరులు ఉన్నారు.

మారోజు వీరన్నపై పాట చిత్రీకరణ



మారోజు వీరన్న విగ్రహం వద్ద షూటింగ్‌లో పాల్గొన్న మధుప్రియ, కళాకారులు

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో దళిత బహుజన ఉద్యమ కారుడు, కులవర్గ పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్నపై పాట చిత్రీకరణను మంగళవారం నిర్వహించారు. షూటింగ్‌లో తెలంగాణ ఉద్యమ సినీ గాయకురాలు మధుప్రియ పాల్గొన్నారు. కార్యక్రమంలో బుర్ర సతీష్‌గౌడ్, అంతడుపుల నాగరాజు, మద్దెల సందీప్‌కుమార్, రేలారే గంగా, పాలకుర్తి శ్రీకాంత్‌గౌడ్, కమ్లి, సర్పంచ్ విజయ్, మోడేపు వీరన్న, శ్రీనివాస్, ఉపేందర్, నటీనటులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై నిరసన దీక్ష



తుంగతుర్తిలో నిరసన దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తుంగతుర్తి : దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను సీఎం కేసీఆర్ బహిర్గతం చేసి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న మాట్లాడారు. దళితబంధు పథకంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతూ, కొటేషన్ల పేరుతో మధ్యవర్తుల ద్వారా రూ.2 నుంచి రూ.3లక్షల వరకు తీసుకున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షకు తెలంగాణ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు హజారి శ్రీనివాస్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి బాలయ్య, కందుకూరి శ్రీను, మల్లేపాక అంజయ్య, కొండగడ్పుల శ్రీను, ప్రశాంత్, పరశురాములు, గంగరాజు, సత్యం, శ్రీకాంత్, లింగయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



మాట్లాడుతున్న మేకల శ్రీనివాసరావు

దురాజ్‌పల్లి : కార్మిక రంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జడ శ్రీను అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. హమాలీలకు పని భద్రత కల్పించి, సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ సలహాదారు చామల అశోక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ రాజారామ్, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్, జీవీ రాజు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్ కోరారు. మంగళవారం 8వ వార్డులో డ్రెయినేజీ పనులను పరిశీలించి మాట్లాడారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయరాములు, శానిటైజర్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



8వ వార్డులో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



కళ్యాణి, ఎంపీసీ (452/470), తిరుమలగిరి



ప్రసన్న, ఎంపీసీ (438/470), పెన్‌పహాడ్



ఎ.రాము, ఎంపీసీ (978/1000), తుంగతుర్తి



లీమన్, ఎంపీసీ (977/1000), నాగారం



వి.హేమలత, ఎంపీసీ (931/1000), తిరుమలగిరి



సిద్ధుచారి, ఎంపీసీ (923/1000), పెన్‌పహాడ్



సూర్యాపేట టౌన్ : ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న జయ కళాశాల యాజమాన్యం



సంధ్య, బైపీసీ (970/1000), నాగారం



రచన, బైపీసీ (949/1000), పెన్‌పహాడ్



గణేష్, బైపీసీ (941/1000), ఆత్మకూర్(ఎస్)



అల్లి అఖిల, బైపీసీ (906/1000), మద్దిరాల

పెన్‌పహాడ్ : ఇంటర్మీడియట్ ఫరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎ. హిందుప్రసన్న 470 మార్కులకు గాను 438 మార్కులు, బైపీసీలో మౌనిక 440 మార్కులకు గాను 305 మార్కులు, సీఈసీలో సీహెచ్ ప్రసన్న 500మార్కులకు గాను 367 మార్కులు, ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో కె.సిద్ధుచారి 1000మార్కులకు 923మార్కులు, బైపీసీలో రచన 1000మార్కులకు 949మార్కులు, సీఈసీలో కావ్య 1000మార్కులకు గాను 855మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ ప్రమీల తెలిపారు.

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు చెందిన అల్లి అఖిల ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 906 మార్కులు సాధించింది. పెద్ద పంగు నందిని బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 834 మార్కులు సాధించింది. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఎస్‌ఓ తేజశ్రీ, సిబ్బంది అభినందించారు.

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 47శాతం, ద్వితీయ సంవత్సరంలో 75శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో నిమ్మగూరి సాయిక్రిష్ణ 464/470 రాష్ట్ర స్థాయిర్యాంకు సాధించగా, బైపీసీ విభాగంలో గుండాల రాహుల్ 409/440, కొమ్ము మనీషా 401/440, అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కొమ్ము లీమన్ 977/1000, కేశగాని హారిక 967/1000, బానోతు స్నేహలత 967/1000 మార్కులు, బైపీసీ విభాగంలో కాలంచెర్ల సంధ్య 970/1000, పందిరి సుస్మిత 964/1000, చెవిటి మహేశ్వరి 925/1000, సీఈసీ విభాగంలో ఎం.సౌజన్య 803/1000 మార్కులు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుంట రమేష్‌కుమార్ తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం వెల్లడించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో కొమ్ము ప్రశాంతి 1000 మార్కులకు గాను 979 మార్కులు, ఎంపీసీ విభాగంలో కర్నాటి స్వాతి 923 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. అలాగే సీఈసీలో లక్ష్మి వినీల 878, ప్రథమ సంవత్సరంలో సీఈసీలో కె.వినయ్ 500 మార్కులకు గాను 452 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ పెరుమాళ్ల యాదయ్య అభినందించారు.

ఆత్మకూర్ (ఎస్) : ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థి ఏ.గణేష్ బైపీసీ విభాగంలో 941 మార్కులు, ఎంపీసీ విభాగంలో కె.చందుశ్రీ 935 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో డి.లక్ష్మణ్ 463 మార్కులు, బైపీసీ విభాగంలో రక్షిత 388 మార్కులు, రెండవ సంవత్సరం సీఈసీ విభాగంలో ఎస్.పూజిత 669 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో జయ ప్రభంజనం

సూర్యాపేటటౌన్ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో జయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విభాగంలో గుజ్జ చందన 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. అలాగే బి.హర్షిత, ఎస్.దీక్షిత, ఎ.స్పందన, ఎం.విశాల్ 464 మార్కులు, టి.శ్రీలక్ష్మి 463, ఆర్.సాయిఅమృత 462, జె.సాహితీప్రియ 461, కె.వెంకటేష్, కె.వివేక్‌రెడ్డి, కె.అబిజిత్ 460 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ఇంకా 11 మంది విద్యార్థులు 460 పైగా మార్కులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. బైపీసీ విభాగంలో సీహెచ్.గాయత్రిమణి 422, సమ్రీన్ 421 మార్కులు సాధించినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

తిరుమలగిరి : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అనంతారంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ బాలరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో వేముల హేమలతకు 931 మార్కులు, బైపీసీలో కోల పూజకు 919 మార్కులు, సీఈసీలో ఊడుగు ప్రవళికకు 783 మార్కులు, ఎంఈసీలో కె.ఉమకు 733 మార్కులు, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో చల్ల కళ్యాణికి 452 మార్కులు, బైపీసీలో సాయిశ్రీకి 313 మార్కులు వచ్చినట్లు తెలిపారు.

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని గురుకులాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. టీఎస్‌ఆర్ఎస్ గురుకులంలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎ.రాము 978/1000, సీహెచ్ నరేష్ 977/1000, రిత్విక్‌రెడ్డి 975/1000, బైపీసీ విభాగంలో ఎ.బెన్‌సన్ 963/1000, కె.దినేష్ 955/1000, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (ఆర్పీఆర్పీ) ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సుల్లో జె.శిరీషరాణి 972/1000, నవ్య 970/1000, ప్రథమ సంవత్సరంలో టి.శృతి 484/500, డి. కళ్యాణి 479/500, టి.శివాని 471/500, గిరిజన గురుకులంలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బి.హర్షికవర్ధిని 960/1000, ప్రథమ బైపీసీలో ఎన్.శైలజ 415/440, మైనార్టీ గురుకులంలో ద్వితీయ ఎంఈసీ విభాగంలో ఎస్‌కె.ఇలీయాజ్ 914/1000, నరేష్‌కుమార్ 896/1000, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ ఎంపీసీ విభాగంలో ఆకారపు వెన్నెల 915/1000, కె. రాజ్యలక్ష్మి 877/1000 మార్కులు సాధించినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



పెన్‌పహాడ్ : మహ్మదాపురంలో నిర్వాహకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శేషగిరిరావు



నూతనకల్ : వెంకెపల్లిలో నిర్వాహకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్

పెన్‌పహాడ్ : కొనుగోలు కేంద్రాల్లో కాంటా నిర్వహించిన బస్తాలను త్వరితగతిన మిల్లులకు ఎగుమతి చేయాలని తహసీల్దార్ శేషగిరిరావు కోరారు. మంగళవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని మహ్మదాపురం, మాచారం, ధర్మాపురం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లారీలు సమయానుకూలంగా రాని ఎడల నిర్వాహకులు రైతుల ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.కృష్ణసందీప్, ఏపీఎం అజయ్, ఏఆర్ఐ మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్ నిర్వాహకులను కోరారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల, వెంకెపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

14న హనుమాన్ జయంతి

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రం వెనుక భాగంలో ఉన్న కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఈ నెల 14న నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే అదే రోజు శ్రీరాముడి కల్యాణ మహోత్సవం కూడా నిర్వహిస్తున్నట్లు సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి తెలిపారు.

బీఆర్ఎస్ కమిటీల ఎన్నిక

నాగారం : మామిడిపల్లి, ఫణిగిరి, పేరబోయినగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్‌పార్టీ బూత్ కమిటీలను ఎన్నికల పరిశీలకులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, యారాల రాంరెడ్డి, గుంటకండ్ల ముకుందారెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, తీగుళ్ల ప్రశాంత్, మహేందర్, బిళ్ల సత్తిరెడ్డి, బోయిని లింగమల్లు, శేఖర్‌రెడ్డి, తీగుళ్ల యాదగిరి, లాజర్, మహేష్, శ్రీను, జార్జి, సాయబ్‌హుస్సేన్, కంచుగట్ల లింగయ్య, వీరయ్య, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంథం అందించాలని వినతి



అర్వపల్లిలో తహసీల్దార్ యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ యాదరిగిరెడ్డికి ధర్మ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. భారత రాజ్యాంగంపై ప్రతి పౌరుడికి అవగాహన కల్పించడానికై ఈ గ్రంథాలను ఇంటింటికీ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్‌పార్టీ జిల్లా నాయకుడు నరేష్‌మహరాజ్, నాయకులు శేఖర్, అంజి, ధనుంజయ్, మహేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నాగారం : భారతదేశంలో ఉన్న పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) మండల నాయకుడు చిప్పలపల్లి నాగార్జున అన్నారు. డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. భారత రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన లేక ప్రజాస్వామ్య వ్యవస్థ విఫలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా కార్యదర్శి నరేష్, శ్రీనివాస్, అంజి, ప్రవీణ్, యాదగిరి, విజయ్, ఉపేందర్, వీరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మహారాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు వినీత్‌మహారాజ్, అమరనాథ్, యాకేష్, మధు, జంపన్న, లింగరాజు, ఉపేందర్, మదన్, శ్రవణ్, సమీర్, గణేష్, ప్రశాంత్, రేవన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

దురాజ్‌పల్లి : జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రజా పంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. ప్రజాపోరు యాత్రలో భాగంగా 26వ రోజు మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో చేపడుతున్న పనుల్లో ఆలస్యం చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎనిమిది సంవత్సరాల నుంచి అభివృద్ధి పనులు ఆలస్యం చేస్తూ, ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని, హడావుడిగా పనులు కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపెల్లి రేణుక, అధ్యక్ష, ఉపాధ్యక్షురాలు రేణుక, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, జిల్లా నాయకులు నాగన్న, నర్సన్న, సింహాద్రి పాల్గొన్నారు.



ప్రజాపోరు యాత్రలో మాట్లాడుతున్న శివకుమార్

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



మాట్లాడుతున్న యాతాకుల రాజన్న

భానుపురి : దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. సోమవారం మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళిత బంధు పథకం ద్వారా దళితులకు న్యాయం చేకూరకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, బొజ్జ సైదులు, కనుకుంట్ల వెంకన్న, పిడమర్తి నాగేశ్వరి, దైద వెంకన్న, తాటిపాముల నవీన్, చింత వినయ్ బాబు, మిర్యాల చిన్ని, కంకణాల శ్రీనివాస్, ఉప్పల నాగార్జున పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

విద్యుదాఘాతంతో మూగజీవాల మృతి

ఆత్మకూర్ (ఎస్) : విద్యుదాఘాతంతో గేదె మృతిచెందిన సంఘటన కోటపహాడ్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామం సమీపంలోని ఎల్లమ్మ కుంట వద్ద గాలి దుమారానికి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. మేతకోసం వెళ్లిన శెట్టిగూడెం గ్రామానికి చెందిన గజ్జి రాములు గేదె ఆ విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

భక్తాళాపురం గ్రామంలో..

పెన్‌పహాడ్ : విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన భక్తాళాపురం గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామంలోని నీలాల రామయ్యకు చెందిన ఆవు మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్‌కు తగిలింది. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ. 70వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

10న అరుణోదయ రామారావు వర్ధంతి

ఆత్మకూర్ (ఎస్) : నూతనకల్‌లో ఈ నెల 10న నిర్వహించే అరుణోదయ రామారావు వర్ధంతి సభను విజయవంతం చేయాలని అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర ఉమేష్ అన్నారు. సోమవారం బొప్పారం, ఏపూరు, పాతసూర్యాపేటలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పవన్, సామ నర్సిరెడ్డి, శంభారెడ్డి, సైదులు, మల్లేష్, వేణు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మద్దిరాల : మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎల్.వెంకన్న, అదే గ్రామానికి చెందిన నిమ్మ రామచంద్రులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దీంతో తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ మంగళవారం మృతుల చిత్రపటాలకు పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఆరాధ్య ఫౌండేషన్ మండల బాధ్యుడు తన్నీరు మహేష్, తునికి బద్రి, నాగరాజు, బాలకృష్ణ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే కిశోర్

అర్వపల్లి : ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కిశోర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటమర్తి వెంకన్న, తిరుమలేష్, నరేష్, రాజు, లింగరాజు, వీరయ్య, సందీప్, సురేష్, నారబోయిన వెంకన్న, గోండ్ర లక్ష్మీకాంత్, పిట్టల వినోద్, బోడ లింగయ్య పాల్గొన్నారు.

రూ.1.75లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత..

సూర్యానాయక్‌తండాకు చెందిన లునావత్ కల్యాణికి గుండె ఆపరేషన్ కోసం రూ. 1.75 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ మంగళవారం ఆమె కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లునావత్‌స్వాతిరవీందర్‌నాయక్, ఉపసర్పంచ్ సుజాతసంజీవ్‌నాయక్, డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల డిమాండ్లు నెరవేర్చడంలో విఫలం



జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి : అవార్డుల కోసం జేపీఎస్‌లతో గొడ్డు చాకిరీ చేయించుకొని వారి న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగం నడుస్తుందని విమర్శించారు. రిక్రూట్‌మెంట్ సమయంలో పంచాయతీ కార్యదర్శులను మూడేళ్ల అనంతరం రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ఒకే నోటిఫికేషన్‌లో రెండు రకాల ఉద్యోగాలు, రెండు రకాల వేతనాలు అనేది కేసీఆర్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని.. ఇది చట్ట వ్యతిరేకమని తెలిపారు. జేపీఎస్‌లకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, జేపీఎస్‌లు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంపై శ్రద్ధ వహించాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్

చివ్వెంల : ప్రజాసమస్యల పరిష్కారంపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో గ్రామాల్లో తాగునీటి పట్ల దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పలు సమస్యలపై అధికారులను ప్రజా ప్రతినిధులు నిలదీశారు. స్పందించిన సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన వ్యవసాయ, రెవెన్యూ అధికారులు కొనుగోళ్లు నిరంతరంగా నడుస్తున్నాయని.. వారం రోజుల్లో కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తవుతుందని పేర్కొన్నారు. సభకు గైర్హాజరైన పలు శాఖల అధికారులపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ ఎల్.లక్ష్మి, మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

భీంరెడ్డి నర్సింహారెడ్డికి ఘన నివాళులు



తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తి : కొత్తగూడెంలో..



అర్వపల్లిలో..

తిరుమలగిరి : మాజీ పార్లమెంట్ సభ్యుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి 15వ వర్ధంతిని స్థానిక తెలంగాణ చౌరస్తాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. భీంరెడ్డి నర్సింహారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడాడని కొనియాడారు. ఎస్‌ఆర్‌ఎస్‌పీ కాల్వకు భీంరెడ్డి నర్సింహారెడ్డి పేరు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఎన్ రెడ్డి కూతురు రాజేశ్వరిదేవి, కొత్తగట్టు మల్లయ్య, తాటికొండ సీతయ్య, ఎల్లంల యాదగిరి, రాంప్రభు, వెంకన్న, లక్ష్మయ్య, మల్లయ్య, సోమిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బుచ్చిబాబు, సైదులు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, మాజీ ఎంపీ భీంరెడ్డి నర్సింహారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు అన్నారు. బీఎన్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కొత్తగూడెం గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి సత్యనారాయణ, ఈదుల వీరపాపయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ పోరాట చరిత్ర మరువలేనిది..

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, మాజీ ఎంపీ భీంరెడ్డి నర్సింహారెడ్డి పోరాట చరిత్ర మరువలేనిదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బీఎన్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కొత్తగూడెం గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరేకంటి విజయ్, గుండగాని రాములు, గద్దం ఉప్పలయ్య, నాగరాజు, సింహాద్రి, పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మాజీ ఎంపీ భీంరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం అర్వపల్లిలో బీఎన్ అభిమాన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎన్‌రెడ్డి చిత్రపటానికి ఎంసీపీఐయూ డివిజనల్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా అధ్యక్షుడు దడిపల్లి వెంకట్, బింగి వెంకన్నయాదవ్, గుండెబోయిన ఆంజనేయులు, కొమిరెల్లి, భిక్షం, లింగమల్లు, నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

శౌర్యాల సైదయ్య వర్ధంతి

పెన్‌పహాడ్ : అమరజీవి శౌర్యాల సైదయ్య స్ఫూర్తితో మతోన్మాదంపై ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నాగులపాటి అన్నారం గ్రామంలో నిర్వహించిన సైదయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సీపీఎం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమించిన యోధుడు సైదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీపీఎం సీనియర్ నాయకులు గుంజా వెంకటేశ్వర్లు, అయితబోయిన సత్యం, శౌర్యాల జానయ్యచారి, ధనియాకుల శ్రీను, మీసాల లచ్చయ్య, వీరస్వామి, పట్టేటి భిక్షం, నర్సయ్య, నాగరాజు, ప్రసాద్, సతీష్, సైదులు పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

తిరుమలగిరి : తిరుమలగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రం గౌడ్, కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, వెంకట్‌రెడ్డి, సోమేష్, పద్మారెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు